RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేష నేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :11 సంచిక : 365 | మంగళవారం 21 ఏప్రిల్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## త్వరలోనే ప్రతీకారం తీర్చుకుంటాం..

### అమెరికాకు ఇరాన్ వార్నింగ్..

2

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు జరుగుతాయని వార్తలు వస్తున్నప్పటికీ, తాజా పరిణా మాలు మాత్రం ఉద్రిక్తతలను మరింత పెంచుతున్నాయి. ఇరాన్ జెండాతో ఉన్న వాణిజ్య నౌక తౌస్కాను అమెరికా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. నౌకపై తొలుత కాల్పులు జరిపి ఆపై అదుపులోకి తీసుకున్నాయి. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో ఈ ఘటన జరిగింది. ఇరాన్ నౌకను స్వాధీనం చేసుకున్నామని యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.అమెరికా తన నౌకను స్వాధీనం చేసుకోవడంపై ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ చర్యను ఇరాన్‌పై దాడిగా భావిస్తూ త్వరలోనే ప్రతీకారం తీసుకుంటామని హెచ్చరించింది.

## కాళేశ్వరం ఆలయ అభివృద్ధి పనులకు

# సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ

### భూపాలపల్లి జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్న సీఎం

### రూ.198 కోట్లతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు శ్రీకారం

హైద్రాబాద్

కాళేశ్వరంలోని ఆలయ అభివృద్ధి పనులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి తొలుత కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం రూ.198 కోట్లతో చేపట్టబోయే ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు.అనంతరం మేడిగడ్డ బ్యారేజీకి చేరుకుని, ఎన్డీఎస్ఏ ఛైర్మన్ అనిల్ జైన్‌తో కలిసి బ్యారేజీని పరిశీలిస్తారు. ఇరిగేషన్ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహిస్తారు. అక్కడి నుంచి కాటారం మండలం నస్తూరిపల్లికి వెళ్తారు. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతారు. ఈ సభలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా రెండో విడత నిధులను విడుదల చేస్తారు.





## రాజస్థాన్ రిఫైనరీలో భారీ అగ్నిప్రమాదం..

రాజస్థాన్, బలోత్రా జిల్లాలోని పచ్‌పద్ర రిఫైనరీలో సోమవారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. రేపు (మంగళవారం) భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ రిఫైనరీ ప్రారంభం కావాల్సి ఉంది. ఇలాంటి సమయంలో రిఫైనరీలో అగ్నిప్రమాదం జరిగింది. గాల్లో వందల అడుగుల ఎత్తు వరకు నల్లటి పొగ కమ్ముకుంది.

2

## మణిపూర్ మంటలకు బీజేపీనే

# కారణం: రాహుల్

మణిపూర్‌లో తలెత్తిన తాజా ఉద్రిక్తతలపై బీజేపీ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తప్పుపట్టారు. మణిపూర్‌ను బీజేపీ మంటల్లోకి నెట్టిందని, అక్కడి మైతీ, కుకీ తెగల మధ్య ఘర్షణలకు అధికార పార్టీనే కారణమని అన్నారు. తమిళనాడులోని కలచేల్‌లో సోమవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. మణిపూర్ ప్రశాంతంగా ఉండే రాష్ట్రమని, అక్కడ మంటపెట్టారని, వందలాది మంది ప్రాణాలు కోల్పోయారని, ఇప్పటికీ అక్కడ పోరయుద్ధం జరుగుతూనే ఉందని అన్నారు.

2



## జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లోకి

# రావడం..హరీశ్ రావుకు ఇష్టం లేదు

బీఆర్ఎస్ పార్టీలోని నేతలపై స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. సోమవారం జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీలో ముసలం మొదలైందన్నారు. ఈ రోజు జగిత్యాల వేదికగా జరుగుతున్న బీఆర్ఎస్ సభకు ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్ రావు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ సభ జగిత్యాలలో జరుగుతుంటే.. హరీశ్ రావుకు ఢిల్లీకి ఏం పని అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లోకి జీవన్ రెడ్డి రావడం.. హరీశ్ రావుకు ఇష్టం లేదన్నారు. జీవన్ రెడ్డి ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ ఎదగదన్నారు.

2





2


## నటి అనసూయపై అసభ్యకర పోస్టులు.. నిందితుడి అరెస్ట్

సోషల్ మీడియా వేదికగా మహిళా సెలబ్రిటీలను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడుతున్న వారిపై పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఓ నిందితుడిని అరెస్ట్ చేశారు.




క్రైస్తత్వం ఒక మతం కాదు
మార్గం అనే వారికీ హెబ్రోన్
గేట్లు ఎప్పుడు తెరిచే ఉంటాయి
హెబ్రోన్‌లో జరిగే వి బి ఎస్ కు
చిన్నపిల్లలందరికి స్వాగతం

21 ఏప్రిల్ నుండి మే 2 వరకు
అందరికి యేసుక్రీస్తు ప్రభువు నామమున అందరికి స్వాగతం
హెబ్రోన్ గోల్కొండ క్రాస్ రోడ్
హైదరాబాద్
సౌసైట్ చేర్మెన్
బ్రదర్ కురియన్






2

## హైదరాబాద్ గచ్చిబౌలిలో అగ్నిప్రమాదం

గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో అగ్నిప్రమాదం సంభవించింది. అపార్ట్‌మెంట్ సెల్లార్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో అపార్ట్‌మెంట్ మొత్తం దట్టమైన పొగ అలముకుంది.

# మణిపుర్ మంటలకు బీజేపీనే కారణం: రాహుల్

కన్యాకుమారి:అన్వేషనేత్రం ప్రతినిధి

మణిపుర్‌లో తలెత్తిన తాజా ఉద్రిక్తతలపై బీజేపీ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తప్పుపట్టారు. మణిపుర్‌ను బీజేపీ మంటల్లోకి నెట్టిందని, అక్కడి మైతీ, కుకీ తెగల మధ్య ఘర్షణలకు అధికార పార్టీనే కారణమని అన్నారు. తమిళనాడులోని కలచేల్‌లో సోమవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. మణిపుర్ ప్రశాంతంగా ఉండే రాష్ట్రమని, అక్కడ మంటపెట్టారని, వందలాది మంది ప్రాణాలు కోల్పోయారని, ఇప్పటికీ అక్కడ పౌరయుద్ధం జరుగుతూనే ఉందని అన్నారు. మణిపుర్‌లోని ట్రోంగ్లావోబి ఆవాంగ్ లీకై ప్రాంతంలో ఈనెల 7న జరిగిన మిలిటెంట్ దాడిలో ఐదేళ్ల బాలుడు, 5 నెలల చిన్నారి మరణించడంతో తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తాయి. జనం ఆగ్రహంతో ప్రధాన రోడ్లను దిగ్బంధించారు. పలుచోట్ల హింసకు దిగారు. భద్రతా బలగాలు టియర్ గ్యాస్, స్మోక్ బాంబులతో ఆందోళనకారులను చెదరగొట్టారు.




### మణిపుర్ తరహాలోనే..

మణిపుర్ తరహాలోనే అన్ని రాష్ట్రాల్లో అధికారం గుప్పిట్లో పెట్టుకుని ఢిల్లీ నుంచి పాలించాలన్నదే బీజేపీ ఉద్దేశమని రాహుల్ అన్నారు. తమిళనాడులోనూ ఇప్పుడు అన్నాడీఎంకేను కంట్రోల్‌లో పెట్టుకుని ఢిల్లీ నుంచి పాలించాలనుకుంటోందని ఆరోపించారు. 'ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ అధికారాన్ని చేజిక్కించుకోవడం, ఢిల్లీ నుంచి పాలించడం బీజేపీ పని. ఇదే విషయాన్ని తమిళ ప్రజలకు చెప్పే ధైర్యం వాళ్లకు లేదు. అందువల్లే ఒకప్పుడు ఎంతో పేరున్న పార్టీని తన కంట్రోల్‌లోకి తీసుకుంది' అని రాహుల్ వ్యాఖ్యానించారు. తమిళనాడు ప్రగతిలో అన్నాడీఎంకే కీలకపాత్ర వహించిందని, అయితే ఇప్పుడు అదంతా గతమని, ఆపార్టీలో ఇప్పుడు ఉన్నదంతా శూన్యమేనని అన్నారు. బీజేపీకి ఒక ఉపకరణంగా మాత్రమే అన్నాడీఎంకే మిగిలిందన్నారు. ఆ పార్టీ నాయకత్వం అవినీతి కారణంగానే బీజేపీకి లొంగిపోయిందని విమర్శించారు. ప్రతి రాష్ట్రానికి సొంత వాణి ఉండాలని, ప్రజలే రాష్ట్రాన్ని పాలించుకోవాలని, ఈ సంప్రదాయాలన్నింటికీ బీజేపీ వ్యతిరేకమని అన్నారు. తమిళనాడులో ప్రజాపాలన సాగాలన్నదే తమ అభిమతమని చెప్పారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## త్వరలోనే ప్రతీకారం తీర్చుకుంటాం..

### అమెరికాకు ఇరాన్ వార్నింగ్..

హైద్రాబాద్ అన్వేషనేత్రం ప్రతినిధి

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు జరుగుతాయని వార్తలు వస్తున్నప్పటికీ, తాజా పరిణా మాలు మాత్రం ఉద్రిక్తతలను మరింత పెంచుతున్నాయి. ఇరాన్ జెండాతో ఉన్న వాణిజ్య నౌక తౌస్కాను అమెరికా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. నౌకపై తొలుత కాల్పులు జరిపి ఆపై అదుపులోకి తీసుకున్నాయి. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో ఈ ఘటన జరిగింది. ఇరాన్ నౌకను స్వాధీనం చేసుకున్నామని యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.అమెరికా తన నౌకను స్వాధీనం చేసుకోవడంపై ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ చర్యను ఇరాన్‌పై దాడిగా భావిస్తూ త్వరలోనే ప్రతీకారం తీసుకుంటామని హెచ్చరించింది. అమెరికా చేసిన ఈ పని వల్ల యుద్ధాన్ని ఆపేందుకు జరుగు తున్న చర్చలు కూడా సంక్షోభంలో పడిపోయా యి. అమెరికా చర్యలను కాల్పుల విరమణ ఒప్పంద ఉల్లంఘనగా ఇరాన్ భావిస్తోంది. రెండో దఫా శాంతి చర్చలకు ఆసక్తి చూపడం లేదు . దౌత్య చర్చల విషయంలో అమెరికా నిజాయతీగా వ్యవహరించడం లేదని, యుద్ధాన్ని ఆపాలనే విషయంలో ఆ దేశానికి చిత్తశుద్ధి లేదని ఇరాన్ వ్యాఖ్యానించింది. కాగా, ఇరాన్ నౌకను అమెరికా స్వాధీనం చేసుకోవడాన్ని చైనా కూడా ఖండించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరు పక్షాలు గౌరవించాలని సూచించింది.

## రాజస్థాన్ రిఫైనరీలో భారీ అగ్నిప్రమాదం..

### ప్రారంభానికి 24 గంటల ముందు..

జైపూర్, అన్వేషనేత్రం ప్రతినిధి

రాజస్థాన్, బలోత్రా జిల్లాలోని పచ్‌పద్ర రిఫైనరీలో సోమవారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. రేపు (మంగళవారం) భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ రిఫైనరీ ప్రారంభం కావాల్సి ఉంది. ఇలాంటి సమయంలో రిఫైనరీలో అగ్నిప్రమాదం జరిగింది. గాల్లో వందల అడుగుల ఎత్తు వరకు నల్లటి పొగ కమ్ముకుంది. పెద్ద సంఖ్యలో ఫైర్ ఇంజిన్లు రిఫైనరీ దగ్గరకు చేరుకున్నాయి. మంటలను ఆర్పటం కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాయి. అగ్ని ప్రమాదం జరగడానికి గల కారణాలు తెలియరాలేదు. అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

### దేశంలోనే మొదటి రిఫైనరీ..

పచ్‌పద్ర రిఫైనరీకి 2013 సెప్టెంబర్ 22వ తేదీన కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ శంకుస్థాపన చేశారు. ఆ సమయంలో అశోక్ గెహ్లాట్ రాజస్థాన్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. 37,230 కోట్ల రూపాయల వ్యయంతో రిఫైనరీ పనులు మొదలయ్యాయి. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రధాని నరేంద్ర మోదీ 2018 జనవరి 16వ తేదీన ప్రాజెక్ట్ పనులను మరోసారి ప్రారంభించారు. హిందూస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్, రాజస్థాన్ ప్రభుత్వం సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టాయి. భారతదేశంలో మొదటి గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ కమ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్ ఇదే కావటం విశేషం.

## నటి అనసూయపై అసభ్యకర పోస్టులు.. నిందితుడి అరెస్ట్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

సోషల్ మీడియా వేదికగా మహిళా సెలబ్రిటీలను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడుతున్న వారిపై పోలీసులు కొరడా ఝులిపిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఓ నిందితుడిని అరెస్ట్ చేశారు. నిందితుడు నల్గొండ జిల్లాకు చెందిన చంటిగా గుర్తించారు. ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ ద్వారా అనసూయపై అత్యంత అసభ్యకరమైన వ్యాఖ్యలతో పోస్టులు పెట్టినట్లు అనసూయ తెలిపారు. తన వ్యక్తిత్వాన్ని హననం చేసేలా, గౌరవానికి భంగం కలిగించేలా పోస్టులు పెడుతున్నారని అనసూయ సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేశారు.

### పోలీసుల చర్యలు..

అనసూయ ఫిర్యాదును స్వీకరించిన సైబరాబాద్ పోలీసులు సాంకేతిక ఆధారాల సాయంతో నిందితుడిని గుర్తించారు. నల్గొండలో ఉన్న చంటిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో సైబర్ క్రైమ్ పోలీసులు ప్రజలకు, నెటిజన్లకు పలు కీలక సూచనలు చేశారు. సోషల్ మీడియాలో ఎవరిపై అయినా అసభ్యకరమైన కంటెంట్, దూషణలు లేదా వ్యక్తిగత దాడులకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాను విజ్ఞానానికి, సమాచార మార్పిడికి వినియోగించాలే తప్ప, ఇతరులను కించపరచడానికి వాడకూడదని సూచించారు. మహిళలను వేధించే వారిపై ఐటీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు. సెలబ్రిటీలు తరచుగా ఇలాంటి వేధింపులకు గురవుతున్న నేపథ్యంలో.. అనసూయ ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయడంపై సినీ ప్రముఖులు, నెటిజన్ల నుంచి మద్దతు లభిస్తోంది.

## జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లోకి రావడం..హరీశ్ రావుకు ఇష్టం లేదు: ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల,

బీఆర్ఎస్ పార్టీలోని నేతలపై స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. సోమవారం జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీలో ముసలం మొదలైందన్నారు. ఈ రోజు జగిత్యాల వేదికగా జరుగుతున్న బీఆర్ఎస్ సభకు ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్ రావు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ సభ జగిత్యాలలో జరుగుతుంటే.. హరీశ్ రావుకు ఢిల్లీకి ఏం పని అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లోకి జీవన్ రెడ్డి రావడం.. హరీశ్ రావుకు ఇష్టం లేదన్నారు. జీవన్ రెడ్డి ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ ఎదగదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, హరీశ్ రావులను ఉరి తీయాలని జీవన్ రెడ్డి అనలేదా? అని ప్రశ్నించారు. హరీశ్ రావుతో బీఆర్ఎస్‌లోని పలువురు ఎమ్మెల్యేలు మంతనాలు జరిపారని విమర్శించారు. తెలంగాణ వద్దన్న జీవన్ రెడ్డిని పార్టీలోకి ఎలా తీసుకుంటారంటూ బీఆర్ఎస్ నేతలను పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సూటిగా ప్రశ్నించారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. తనకు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని జీవన్ రెడ్డి చాలా కాలంగా తీవ్ర ఆవేదనతో ఉన్నారు. ఇటీవల ఆయన ఆ పార్టీకి రాజీనామా చేశారు. బీఆర్ఎస్‌లోకి రావాలంటూ ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. స్వయంగా జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆహ్వానించారు. అనంతరం ఎర్రవెల్లిలోని ఫాం హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో జీవన్ రెడ్డి సమావేశమయ్యారు. ఆ పార్టీలో చేరేందుకు జీవన్ రెడ్డి సుముఖత వ్యక్తం చేశారు. దీంతో ఏప్రిల్ 20వ తేదీన జగిత్యాల సభలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ఆధ్వర్యంలో జీవన్ రెడ్డి కండువా కప్పుకోనున్నారు. ఈ నేపథ్యంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై విధంగా స్పందించారు.

### బీఆర్ఎస్ భవిష్యత్ అంధకారంలో ఉంది: ఎంపీ చామల

టి.జీవన్ రెడ్డి పార్టీలో చేరడం బీఆర్ఎస్ నేతలకు ఇష్టం లేదని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిఅన్నారు. జీవన్ రెడ్డిని ఎప్పుడూ హరీశ్ రావు పార్టీలోకి ఆహ్వానించలేదని గుర్తు చేశారు.

## హైదరాబాద్ గచ్చిబౌలిలో అగ్నిప్రమాదం

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈరోజు(సోమవారం) అగ్నిప్రమాదం సంభవించింది. అపార్ట్ మెంట్ సెల్లార్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో అపార్ట్‌మెంట్ మొత్తం దట్టమైన పొగ అలముకుంది. ఈ ఘటనలో ఇద్దరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమా పక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. బిల్డింగ్ సెల్లార్‌లో షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు.ఈ ప్రమాదంలో సెల్లార్‌లోని 15 ద్విచక్ర వాహనాలు అగ్నికి ఆహుతయ్యాయి. తీవ్ర అస్వస్థతకు గురైన ఇద్దరిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

## కేసీఆర్‌ను దగ్గర నుంచి చూస్తే కథేమిటో అర్థమవు తుంది: టీ పీసీసీ చీఫ్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

కేసీఆర్ అనే పులి ఫాం హౌస్‌కే పరిమితమైందని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. పులి తిన్న ఆవుల గురించి బయటపెడతామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కేసీఆర్‌ను దగ్గర నుంచి చూస్తేనే జీవన్ రెడ్డికి ఆయన కథేమిటనేది అర్థమవుతుందన్నారు. జీవన్ రెడ్డి చేస్తున్న విమర్శలు ఆయన ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేసినప్పుడు కనిపించ లేదా? అని ఆయన్ని సూటిగా ప్రశ్నించారు.సీఎం రేవంత్ రెడ్డి సభకు పోటీగా కేసీఆర్ సభ పెట్టారని ఆరోపించారు. రేవంత్ సభ 20 రోజుల ముందే ఫిక్స్ అయిందని గుర్తు చేశారు. కేసీఆర్‌కి మాది కౌంటర్ ప్రోగ్రాం కాదని కుండబద్దలు కొట్టారు. ఆశల పల్లకిలో ఊరేగించడం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కి అలవాటేనంటూ వ్యంగ్యంగా అన్నారు. జీవన్ రెడ్డికి కేసీఆర్ ఏం ఆశలు చూపించారో అంటూ ఎద్దేవా చేశారు.మేడిగడ్డలో కేసీఆర్ చేసిన మోసాలపై జీవన్ రెడ్డే తమకు పాఠాలు చెప్పారని ఈ సందర్భంగా టీ పీసీసీ చీఫ్ గుర్తు చేసుకున్నారు. అలాంటి జీవన్ రెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి కోరస్ ఇస్తున్నాడని విమర్శించారు. గతంలో కేకే, డీఎస్ లాగే జీవన్ రెడ్డి కూడా బాధపడుతారని చెప్పారు. రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రజలు కోరుకున్నారని స్పష్టం చేశారు. రేవంత్ పోవాలి మార్పు రావాలి అనే హక్కు ఎక్కడిది? జీవన్ రెడ్డికి అంటూ ఆయనపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నిప్పులు చెరిగారు.

## బిఆర్ఎస్ పార్టీ రెండుగా చీలిపోయే అవకాశం కనిపిస్తోంది: అడ్లూరి

హైదరాబాద్:

బిఆర్ఎస్ లో ముసలం మొదలైందని, వర్గపోరు జరుగుతోందని కాంగ్రెస్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత మొదటి నుండి బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు గురించి చెబుతూనే ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా అడ్లూరి మీడియాతో మాట్లాడుతూ.. ఏడాది తర్వాత మాజీ సిఎం కెసిఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు వస్తున్నారని తెలియజేశారు. హరీష్ రావు జగిత్యాలకు రాకుండా ఢిల్లీ ఎందుకు వెళ్లారు? అని ప్రశ్నించారు. హరీష్ రావు ఢిల్లీ పర్యటన వివరాలు త్వరలో బయటకు వస్తాయని, బిఆర్ఎస్ పార్టీ రెండుగా చీలిపోయే అవకాశం కనిపిస్తోందని అన్నారు. అక్రమ డబ్బుతో జగిత్యాలతో జనసమీకరణ చేస్తున్నారని, మాజీ మంత్రి జీవన్ రెడ్డి భుజంపై తుపాకీ పెట్టి ప్రభుత్వాన్ని నిందించే యత్నం చేస్తున్నారని విమర్శించారు. సిఎం రేవంత్ రెడ్డిపై కుట్ర, అక్కసు, కుతంత్రం ఎందుకు? అని అడ్లూరి లక్ష్మణ్ ప్రశ్నించారు.



## 'బతికుండగా మీరు అధికారంలోకి రారు'.. హరీశ్‌పై మంత్రి తుమ్మల ఫైర్

ఖమ్మం,

మాజీ మంత్రి హరీశ్ రావుపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలు ప్రజలు తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల ఆశలపై మట్టి కొట్టి మన్ను పోశారని ఆరోపించారు. రాజకీయ పార్టీలను మోసం చేసి, ప్రజలను వంచించి, వ్యవస్థలను దోచుకున్నారని విమర్శించారు. అవినీతి, అక్రమాలతో రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశారని మండిపడ్డారు. అన్ని రాజకీయ పార్టీల విలువలను కాదని, పూర్వీకుల మాట పక్కన పెట్టి అహంకారంతో, దౌర్జన్యంతో పాలన చేశారని మంత్రి అన్నారు.

### హరీశ్ రావుకు ఒక్కటే పని...

ఒక్కొక్కరిపై వందల కేసులు పెట్టి, కబ్జా కోరులు కబ్జా చేసిన స్థలంలో మీటింగ్ పెట్టి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని తుమ్మల వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌లో కాలేశ్వరరావు అనే హరీశ్ రావు రాజకీయ భవిష్యత్తు అంధకారంలో ఉందని, ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో మాజీ మంత్రి మాట్లాడుతున్నారని విమర్శించారు. టీఆర్ఎస్‌లో గతంలో జరిగిన, ప్రస్తుతం జరుగుతున్న అవమానాలతో ఆయన మానసిక స్థితి సరిగా లేదన్నారు. హరీశ్ రావు మానసిక వేధనతో బాధపడుతున్నారని, అది దౌర్భాగ్యమో లేక మరేదైనా కావచ్చని మంత్రి అన్నారు. ఆయనకు ఒక్కటే పని.. ఎక్కడికి వెళ్లినా ఒకే ఆవు కథ, ఒకే రికార్డింగ్ క్యాసెట్ వినిపించడమని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

### ఇంకా బీఆర్ఎస్‌కు బుద్ధి రాలేదు..

పదవి పోయిన బాధలో, అస్తిత్వంతో టీఆర్ఎస్ నాయకులు ఇతర పార్టీలను విమర్శిస్తున్నారని తుమ్మల తెలిపారు. 'మీ అహంకారంతో రాష్ట్రంలో వ్యవస్థలను సర్వనాశనం చేశారు. మీరు, మీ కుటుంబం, మీ తాబేదారులు రాష్ట్రాన్ని దోచుకున్నారు' అని ఆరోపించారు. ప్రజలు అధికారానికి దూరం పెట్టినా బీఆర్ఎస్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు. సీతారామ సాగర్ ప్రాజెక్టు గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ లేదన్నారు. 'సీతారామ నా రాజకీయ ఆకాంక్ష.. నా జీవిత లక్ష్యం' అని స్పష్టం చేశారు. పూజ్యులు రాజశేఖర్ రెడ్డి దుమ్ముగూడెం పేరుతో పనులు చేపట్టారని.. ఆయన మరణానంతరం ఆగిపోయిందని చెప్పారు. కేంద్రం, సీడబ్ల్యూసీ అనుమతి లేకుండా రూ.8 వేల కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. బ్యాలెన్స్ రిజర్వాయర్ ఉండాలంటే కాదని.. గోదావరినే రిజర్వాయర్‌గా చూపించారని ఆయన అన్నారు.

### కమీషన్ల కోసమే పనులు..

బీఆర్ఎస్ చేపట్టిన ప్రాజెక్ట్ డిజైన్ లోపభూయిష్టంతో, కమీషన్ల కోసం అవసరమైన పనులు మాత్రమే చేపట్టారని మంత్రి విమర్శించారు. తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి వంద కోట్లతో గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌లో నింపామన్నారు. సత్తుపల్లి టన్నెల్‌కు రేవంత్ రెడ్డి రూ.1500 కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. కనీసం హెడ్ వర్క్స్ లిఫ్ట్ కూడా బీఆర్ఎస్ పూర్తి చేయలేకపోయిందని.. వారి నిర్వాకంతో జూలూరు పాడు టన్నెల్‌కు ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకురావాల్సి వస్తోందని చెప్పారు.

### అన్నీ దోచుకున్నారు...

ఎన్నికల ముందు వందల పనులకు శంకుస్థాపన చేసి ప్రజలను మోసం చేశారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి పెద్ద మనస్సుతో ఆ పనులన్నీ పూర్తి చేయిస్తున్నారని వివరించారు. హరీశ్ హెల్త్ మినిస్టర్‌గా తన పోర్ట్‌ఫోలియోలో సీఎం రిలీఫ్ ఫండ్ దండుకున్నారని, చివరకు దళిత బంధు కూడా దోచుకున్నారని ఆరోపించారు. 'మీ దోపిడీ, అవినీతిని గుర్తించి ప్రజలు మీకు చరమగీతం పాడారు. బతికి ఉండగా మీరు అధికారంలోకి రారు' అని స్పష్టం చేశారు. 'హరీశ్‌కు అక్కడ టీఆర్ఎస్‌లో స్థానం లేదు. మొన్న వరంగల్ మీటింగ్‌లో కూడా నిన్ను పక్కన పెట్టారు. కనీసం నీ ఫోటో కూడా వరంగల్‌లో లేదు. కాలేశ్వరరావు పేరు పెట్టుకున్న నీకు కాళేశ్వరం ప్రారంభోత్సవానికి కనీసం పిలుపు లేదు. అక్కడ నీకు చోటు లేదు. రెండేళ్ల క్రితం మంత్రివర్గంలో నీ పేరు లేదు' అని గుర్తు చేశారు.

## బీఆర్ఎస్‌లో జీవన్ రెడ్డి ఒక్క రోజు మాత్రమే వీఐపీ: ఎంపీ చామల కిరణ్ రెడ్డి

హైదరాబాద్,

మాజీ మంత్రి హరీశ్ రావు ఢిల్లీ టూర్‌పై ఎంపీ చామల కిరణ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీలో ముసలం మొదలైందన్నారు. జీవన్ రెడ్డి పార్టీలో చేరడం బీఆర్ఎస్ నేతలకు ఇష్టం లేదన్నారు. జీవన్ రెడ్డిని ఎప్పుడూ హరీశ్ రావు పార్టీలోకి ఆహ్వానించలేదని తెలిపారు. జీవన్ రెడ్డి ఇంటికి కేటీఆర్ వెళ్లినప్పుడు హరీశ్ వెళ్లలేదని అన్నారు. రెండవ సారి జగిత్యాలకు వెళ్లినప్పుడు కేటీఆర్.. హరీశ్ రావు ఇంటికి వెళ్లి బ్రతిమిలాడి తీసుకువెళ్లారంటూ వ్యాఖ్యలు చేశారు.కేసీఆర్ ఇంటికి జీవన్ రెడ్డి వచ్చినప్పుడు కూడా హరీశ్ రావు వెళ్లలేదని ఎంపీ తెలిపారు. కవిత బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి కొత్త పార్టీ పెట్టుకున్నారని అన్నారు. కేసీఆర్ సంవత్సరం తర్వాత ఫామ్‌హౌస్ నుంచి బయటకు వస్తుంటే హరీశ్ రావు ఢిల్లీ వెళ్లారంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ భవిష్యత్తు అంధకారంలో ఉందన్నారు. హరీశ్ రావు ఢిల్లీలో ఎవరిని కలిసి మాట్లాడారు అనేది త్వరలో బయటకు వస్తుందన్నారు. హరీశ్ భవిషత్తు ప్రణాళికలు ఏంటి అనేది ప్రజలకు తెలుసన్నారు. జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరడం వలన లాభం కంటే నష్టమే ఎక్కువని ఎంపీ అన్నారు. జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరడం వాళ్ల కార్యకర్తలకే ఇష్టం లేదని తెలిపారు. జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మాట్లాడారని విమర్శించారు.




పాలకుర్తి నియోజకవర్గ విద్యార్థిని, విద్యార్థులు మరియు యువతకు గొప్ప అవకాశం...

ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు తన సొంత నిధులతో ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

దరఖాస్తు తేదీలు: 16-04-2026 నుంచి 20-04-2026 వరకు

వేదిక: పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం

ఈనెల 21 నుంచి తొర్రూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బ్యాచ్‌ల వారీగా శిక్షణ ప్రారంభం.

# తొర్రూరు పట్టణంలో ఘనంగా శ్రీ రుద్రయాగం

అన్వేషనేత్రం ప్రతినిధి


తొర్రూరు పట్టణంలో ఘనంగా శ్రీ రుద్రయాగం -- చండియాగం, ముఖ్య అతిథిగా పాల్గొన్న ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు..తొర్రూరు పట్టణ కేంద్రంలో లోక కళ్యాణార్థం నిర్వహించిన చతుస్పష్టి కుండాత్మిక శ్రీ రుద్రయాగం సహిత చండియాగం ఘనంగా జరిగింది. ఈ మహాయాగంలో 108 దంపతులు పాల్గొని విశేష భక్తిశ్రద్ధలతో యాగ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ప్రాంతంలో భక్తి





వాతావరణాన్ని నెలకొల్పింది. ఈ యాగ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. యాగశాలలో పూజా కార్యక్రమాల్లో పాల్గొని వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాగంలో పాల్గొన్న దంపతులను ఆశీర్వదిస్తూ వారి కుటుంబాలకు శాంతి, సౌఖ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజానికి శాంతి, సత్సంకల్పాలు కలిగిస్తాయని, ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. లోకక్షేమం కోసం నిర్వహించే యాగాలు ఎంతో పవిత్రమైనవని, సమాజానికి మేలు చేసే కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. చండియాగాన్ని నిర్వహించిన బ్రహ్మశ్రీ కాసోజు సాయినాథాచార్యులను ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఇంత పెద్ద స్థాయిలో యాగాన్ని విజయవంతంగా నిర్వహించడం గొప్ప విషయమని కొనియాడుతూ, వారి సేవలు సమాజానికి ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్ , వార్డు కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని యాగాన్ని విజయవంతం చేశారు. యాగం సందర్భంగా నిర్వహించిన హోమాలు, పూజలు భక్తులను ఆకట్టుకున్నాయి. మొత్తం కార్యక్రమం భక్తి, ఆధ్యాత్మికతతో నిండిన వాతావరణంలో జరిగింది.






ఎమ్మెల్యే కుందూరు జయవీర్ గారి సహకారంతో పెద్దవూర లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు. నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్ నియోజకవర్గ పెద్దవూర మండలం లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరైనట్లు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ గారు తెలిపారు వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇవి ప్రారంభం కానున్నాయి. కార్పొరేట్ స్థాయిలో తరగతి గదులు, క్రీడ మైదానాలు, ప్రయోగశాలలు అభివృద్ధి చేయనున్నారు.

## దళిత ఉద్యమానికి పునాది సంఘీ ఏలేందర్

-డిబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్!

-దళిత సంఘాల ఆధ్వర్యంలో డిహెచ్ పిస్ కార్యదర్శి ఏలేందర్ కు సన్మానం!

-సమ సమాజ స్వాప్నికుడు సంఘీ ఏలేందర్!

-కొనియాడిన దళిత సంఘాల నాయకులు!

20/04/2026: వరంగల్

ఓరుగల్లు జిల్లాలో దళిత ఉద్యమానికి సంఘీ ఏలేందర్ పునాది వంటి నాయకుడని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెంచు రాజేందర్ పేర్కొన్నారు. దళిత ఉద్యమ నేత సంఘీ ఏలేందర్ తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి( టి ఎస్ డిహెచ్పిఎస్) రాష్ట్ర సహా కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైనందున సోమవారం వరంగల్ లోని శివనగర్ లో దళిత సంఘాల ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను బహుకరించారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ సంఘీ ఏలేందర్ గత మూడు దశాబ్దాలుగా మహనీయుల బాటలో పయనిస్తూ అనేక సామాజిక రుగ్మతలపై పోరాడుతూ,సమసమాజ స్థాపనకై పాటు పడుతున్నాడని తెలిపారు. వరంగల్ జిల్లా వ్యాప్తంగా దళిత,బహుజన,మహిళా సమస్యల సాధన కోసం నిరంతరం పోరాడుతున్న సంఘీ ఏలేందర్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి పేదలకు మరింత సేవలందించాలని ఆయన అభిలాషించారు.



## అన్న కు వదినమ్మ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు




వారిని వారి కుటుంబాన్ని నిండు నూరేళ్ళ ఆ యేసుక్రీస్తు ప్రభువు దీవించి ధివనకరంగా చేయున్ గాక

గోళ్ళ రమేష్ సీనియర్ జరలిస్ట్ లీడర్ అన్వేషనేత్రం ఎడిటర్







వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు నిన్ను నీ కుటుంబాన్ని ఆ యేసుక్రీస్తు ప్రభువు దీవించి ధివనకరంగా చేయునుగాక

గోళ్ళ రమేష్ సీనియర్ జరలిస్ట్ లీడర్ అన్వేషనేత్రం ఎడిటర్



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# సంక్షేమమేది?

అందరి సంక్షేమమే తమ లక్ష్యమంటూ ఊదరగొడుతున్న ప్రభుత్వాలు అధికారం వెలగబెడుతున్నా హాస్టళ్లు, గురుకులాల్లో చదువుకుంటున్న చిన్నారుల ఆలనా పాలనా పట్టించుకునే వారే లేరు. ఏళ్ల తరబడి కలుషిత నీరు తాగుతున్నా, మెనూ ప్రకారం ఆహారం అందకపోయినా, హైకోర్టు చీవాట్లు పెట్టినా పరిస్థితుల్లో మార్పేమీ లేదు. గిరిజన ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. పార్వతీపురం జిల్లా కురుపాం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో కలుషిత నీరు తాగడం వల్లే 9, 10 తరగతులు చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు ప్రాణాలు కోల్పోయారు. 5వ తరగతి నుంచి ఇంటర్ వరకూ చదువుతున్న 611 మంది బాలికల్లో 140 మంది పచ్చకామెర్లకు గురై జిల్లా కేంద్ర, విశాఖ కెజిహెచ్‌లలో చికిత్స పొందుతున్నారు. సాంఘిక, ఆర్థిక అసమానతల కారణంగా చదువులు అర్థాంతరంగా ఆగిపోకూడదన్న సంకల్పంతో గురుకులాలు, వసతి గృహాలు ఏర్పాటయ్యాయి. 39



(ఎఫ్) రాజ్యాంగ అధికరణం ప్రకారం ఆరోగ్యకరమైన, గౌరవ ప్రదమైన, స్వేచ్ఛాయుత పరిస్థితుల్లో ఎదిగే అవకాశాలను, సౌకర్యాలను పిల్లలకు అందిస్తూ పీడన, వెలివేతల నుంచి కాపాడటం ప్రభుత్వాల బాధ్యత. 46వ అధికరణం ప్రకారం అణగారిన వర్గాల విద్య, ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సామాజిక అన్యాయం, దోపిడీల నుంచి వారిని రక్షించాల్సి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేటీకరణ విధానాలతో విద్య

అంగడి సరుకుగా మారిపోయింది.

రాజ్యాంగం నిర్దేశించిన కర్తవ్యాల అమలు ఊసేలేదు. సరళీకరణ విధానాలతో కాయకష్టం చేసే వారికి రోజూ పనులు దొరక్కపోవడం, ఉంటుందో, ఊడుతుందో తెలీని ప్రైవేటు ఉద్యోగాలు, తగ్గిపోయిన వేతనాలు, పెరిగిన పని గంటలు, కుటుంబాలు గడవడమే కష్టమవుతున్న పరిస్థితుల్లో రాష్ట్రంలో, పేద, అణగారిన వర్గాలకు చెందిన నాలుగు లక్షల మందికిపైగా పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లే ఆధారమవుతున్నాయి. వీటికి సకాలంలో నిధులు మంజూరు చేయకపోవడం, డైట్ ఛార్జీలు చెల్లించకపోవడం ఆనవాయితీగా మారిపోయింది. మెనూ అమలు ఊసేలేదు. పౌష్టికాహారం అందకపోవడం, తాగునీటి కాలుష్యం, అపరిశుభ్రత తదితర కారణాల వల్ల తరచూ అతిసార, విషజ్వరాలు, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులకు గురవడం సర్వసాధారణమైపోయింది. విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనలు సైతం వెలుగుచూస్తున్నాయి. రాష్ట్రంలో 65 హాస్టళ్లను పరిశీలించిన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ%ొ% నర్సీపట్నంలోని ఓ బాలికల హాస్టల్‌లో 228 మంది విద్యార్థినులకు ఒకే మరుగుదొడ్డి, ఒకటే బాత్రూమ్ ఉండటంసహా అనేక సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చింది. ఈ పరిస్థితిపై చలించిపోయిన రాష్ట్ర హైకోర్టు విద్యార్థులకు తగినన్ని మరుగుదొడ్లు, బాత్రూమ్‌లు లేకపోతే ఎలా? అవసాన దశలో ఉన్న హాస్టల్ భవనాలు కూలిపోతే విద్యార్థులేం కావాలి? మన ఇంట్లో పిల్లల్ని నేలపై పడుకోబెడతామా? ఏటా ప్రభుత్వం కేటాయించే కోట్ల రూపాయలు ఏమవుతున్నాయి? నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్‌సిపిసిఆర్) గైడ్‌లైన్స్ ప్రకారం మౌలిక వసతులన్నీ ప్రభుత్వమే కల్పించాలంటూ గత జులైలో ప్రభుత్వాన్ని ఆదేశించింది. జిల్లా సీనియర్ అధికారులు నెలవారీగా తనిఖీలు చేయాలని, ఆ నివేదికలను తెప్పించుకోవాలని సిఎస్‌లను ఆదేశించింది. హైకోర్టు ఇంత ఆగ్రహం వ్యక్తం చేసినా%ొ% పరిస్థితుల్లో ఏమాత్రం చలనం లేదనడానికి కురుపాం హాస్టల్ దుస్థితే నిదర్శనం. ఆర్‌ఒ సిస్టమ్ పాడై, పరిశుభ్రమైన తాగునీరు అందుబాట్లో లేకపోవడమే విద్యార్థినుల ప్రాణాంతక పచ్చకామెర్లకు ప్రధాన కారణం. పిల్లలు ఇళ్ల వద్ద చనిపోతే ప్రభుత్వానిది బాధ్యతెలా అవుతుందని, నష్టపరిహారం ఎలా ఇస్తామని పార్వతీపురం జిల్లాకే చెందిన రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి వ్యాఖ్యానించారు. కనీస మౌలిక వసతులు కల్పించడంలో వైఫల్యం వల్లే వారు హాస్టళ్లలో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారన్న విషయాన్ని పట్టించుకోకపోవడం సమంజసమా? బాధితులు, గిరిజనులు డిమాండ్ చేసిన విధంగా%ొ% మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించడంతోపాటు సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. పిల్లలకు, వృద్ధులకు హాస్టళ్లు ఉన్నాయని, పశువులకు కూడా హాస్టళ్లు ఏర్పాటు చేస్తామని ఇటీవల సిఎం ప్రకటించారు. పిల్లల హాస్టళ్లను మెరుగుచేయకుండా పశువులకు హాస్టల్ అనడం సమంజసమేనా? కేరళలో సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో, ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య ప్రతి సంవత్సరం పెరగడానికి అక్కడి ప్రభుత్వ విధానాలే కారణమని గుర్తించాలి. ఆర్థిక, సామాజిక అంతరాలకు అతీతంగా నవతరాన్ని తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వాలు కార్యాచరణలోకి దిగితేనే ఇటువంటి పరిస్థితులను అధిగమించగలం. ఆ దిశగా ప్రజలంతా సంఘటితంగా ఒత్తిడి తేవాలి.

# అధిక సుంకాలతో భారత వృద్ధి తగ్గొచ్చు

## చైనా జిడిపి పెరగొచ్చు

## ప్రపంచ బ్యాంక్ అంచనా

**వాషింగ్టన్ :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు భారత వృద్ధిని దెబ్బతీయొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. అధిక టారిఫ్‌లతో భారత ఎగుమతులు తగ్గొచ్చని.. దీంతో వచ్చే ఏడాది దక్షిణాసియా వృద్ధి రేటు మందగించవచ్చని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో భారత జిడిపి 6.5 శాతంగా ఉండొచ్చని.. వచ్చే ఏడాది 2026-27లో 6.3 శాతానికి తగ్గొచ్చని విశ్లేషించింది. భారత్ నుంచి చేసుకునే దిగుమతులపై ట్రంప్ 50 శాతం సుంకాలు విధించడంతో 50 బిలియన్ డాలర్ల విలువ చేసే ఉత్పత్తులపై ప్రభావం పడనుందని గుర్తు చేసింది. 2025-26లో దక్షిణాసియా వృద్ధి 6.6 శాతంగా ఉండొచ్చని.. తదుపరి 2026-27లో 5.8 శాతానికి తగ్గొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. బలహీన ఎగుమతులతో భారత్, మాల్దీవులు, నేపాల్ విదేశీ మారకం ఒత్తిడికి గురి కావొచ్చని తెలిపింది.ఇదే సమయంలో చైనా జిడిపి మాత్రం పెరగొచ్చని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది. ప్రస్తుత 2025-26లో చైనా జిడిపి 4 శాతంగా ఉండొచ్చని ఏప్రిల్‌లో వేసిన అంచనాలను ఏకంగా 4.8 శాతానికి పెంచింది. అమెరికా టారిఫ్‌ల పెంపు ఉన్నప్పటికీ చైనాలో దేశీయ డిమాండ్ పెరగడమే ప్రధాన కారణమని పేర్కొంది. సుంకాల ప్రభావాన్ని తగ్గించేందుకు భారత ప్రభుత్వం వినియోగ వస్తువులు, ఆటోమొబైల్స్‌పై పన్ను తగ్గింపులను ప్రకటించినప్పటికీ, అలాగే మౌలిక సదుపాయాల వ్యయాన్ని పెంచుతోన్నట్లు ప్రకటించినప్పటికీ



ప్రపంచ బ్యాంక్ భారత జిడిపి అంచనాలకు కోత పెట్టడం విశేషం. కరోనా తర్వాత రికవరీ ఊపు తగ్గడం, కొత్త వాణిజ్య అడ్డంకులతో దక్షిణాసియా వృద్ధి మందగిస్తుందని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది.

# వేసవిలో భారత ఎగుమతులకు దెబ్బే

## అమెరికాతో డీల్ కుదరకపోతే కష్టమే


## 50 శాతం సుంకాలు చాలా భారమే

## నీతి అయోగ్ సిఇఒ సుబ్రమణ్యం వెల్లడి

**న్యూఢిల్లీ :**

భారత్, అమెరికా మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరకపోతే వచ్చే వేసవి కాలంలో దేశీయ ఎగుమతులు భారీగా ప్రభావితం కావొచ్చని నీతి ఆయోగ్ సిఇఒ సుబ్రమణ్యం అన్నారు. వచ్చే నవంబర్ నాటికి ఒప్పందం కుదిరితే అంతరాయాలు తప్పవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. "రెండు దేశాలూ వాణిజ్య ఒప్పందం కోసం కట్టుబడి ఉన్నాయి. గత నెలలో చర్చలు జరిగాయి. రెండు వైపులా ఆశలు ఇంకా సజీవంగానే ఉన్నాయి." అని సుబ్రమణ్యం అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఆయన 'ట్రేడ్ వాచ్ క్వార్టర్లీ' రిపోర్ట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ.. క్రిస్మస్ వరకు ఎగుమతులపై ప్రభావం ఉండకపోవచ్చని అశాభావం వ్యక్తం చేశారు. కానీ వాణిజ్య ఒప్పందం జరగకపోతే వేసవి కాలంలో సమస్యలు తలెత్తవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.

మనం క్లిష్ట సమస్యలో ఉన్నామన్నారు. 50 శాతం సుంకాలు చాలా భారమన్నారు. నవంబర్ నాటికి ఒప్పందం జరిగితే అంతరాయాలు ఉండకపోవచ్చన్నారు. భారత్, అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం అమెరికా విధించిన 50 శాతం సుంకాలను తొలగించడంపై దృష్టి సారించాయన్నారు. భారత్ తన వాణిజ్య లోటును నిర్వహించుకునే స్థాయిలో ఉన్నప్పటికీ.. అసమతుల్యంగా ఉందని అన్నారు. భారత్ తన సుంకాలు, సుంకేతర అడ్డంకులను తగ్గించాలని పేర్కొన్నారు. విదేశాల కోసం మార్కెట్‌లను తెరవడం ద్వారా తయారీ రంగంలో పోటీతత్వాన్ని పెంచాలన్నారు. భారత్ ఏ రంగాన్ని రక్షించకూడదని తన భావన అని అన్నారు. చైనాతో సహా ఆసియా దేశాలకు విక్రయించడానికి భారత్ పోటీతత్వంతో ఉండాలన్నారు. చైనా నుంచి పెట్టుబడులపై నిషేధాన్ని ఎత్తివేయడం గురించి అడిగిన ప్రశ్నకు సుబ్రమణ్యం సమాధానం ఇస్తూ.. చైనా భారత్‌కు దిగుమతుల విషయంలో ప్రధాన సరఫరాదారుగా ఉందని ఆయన చెప్పారు. 15 ట్రిలియన్ డాలర్ల చైనా ఆర్థిక వ్యవస్థను విస్మరించలేమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు కొత్త తయారీ విధానం క్లస్టర్‌లు, ప్రపంచ స్థాయి ఇకోసిస్టమ్‌పై దృష్టి పెట్టాలన్నారు. తయారీని వైవిధ్యపర్చాల్సిన అవసరం ఉందన్నారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# రైలు టికెట్ ప్రయాణ తేదీని మార్చుకోవచ్చు

**ఇంటర్నెట్:**

రైలు టికెట్ తేదీ మార్పుపై భారత రైల్వే నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుడు తన ప్రయాణ తేదీని మార్చడానికి అవకాశం లేదు. అలా చేయాలంటే టికెట్ ను రద్దు చేసుకొని, కొత్త టికెట్ తీసుకోవాల్సిందే. ప్రస్తుత నిబంధన ప్రకారం, రైలు బయలుదేరడానికి 48 నుంచి 12 గంటల ముందు బుకింగ్ టికెట్‌ను రద్దు చేసుకుంటే ఛార్జీల నుంచి 25 తగ్గించి, మిగిలిన డబ్బు రీఫండ్ చేస్తారు. 12 గంటల నుంచి 4 గంటల ముందు ఛార్జ్ మరింత పెరుగుతుంది. రిజర్వేషన్ చార్ట్ వచ్చిన తర్వాత ఎలాంటి డబ్బు తిరిగి చెల్లించబడదు. ఇది ప్రయాణికులకు ఇబ్బందులకు గురిచేస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని భారత రైల్వే రైల్ టికెట్ తేదీ మార్పు చేసుకునే అవకాశం కల్పించనుంది. కొత్త విధానం జనవరి నుంచి అమలులోకి రాబోతున్నది. జనవరి నుంచి, ప్రయాణికులు తమకు కన్ఫామ్ అయిన రైలు టికెట్ ప్రయాణ తేదీని ఎలాంటి రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో మార్చుకోవచ్చని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. అయితే, మార్చుకోవాల్సిన తేదీలో సీట్లు ఖాళీగా ఉంటేనే మార్పు సాధ్యపడుతుంది. కొత్త టికెట్ ధర ఎక్కువైతే, ఆ వ్యత్యాసాన్ని ప్రయాణికుడు భరించాల్సిందే.

# బంగారం ..రూ.1.30 లక్షలు

## ఒకే రోజు రూ.9,700 పెరుగుదల

న్యూఢిల్లీ : బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. ఒక్క పూటలోనే రూ.9,700 పెరిగి.. మధ్యతరగతి ప్రజలు కూడా కొనలేని స్థాయికి ఎగిసింది. సోమవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారంపై రూ.9,700 ప్రియమై సరికొత్త రికార్డ్ స్థాయి రూ.1,30,300కు చేరింది. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి మారకం విలువ పడిపోవడానికి తోడు భౌగోళిక ఆందోళనలు, అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేపథ్యంలో బంగారం సురక్షిత పెట్టుబడిగా పరిగణించడంతో ఈ లోహం ధర పెరుగుతోందని బులియన్ నిపుణులు పేర్కొంటున్నారు. ఆలిండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం.. శుక్రవారం 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర రూ.1,20,600 వద్ద ముగిసింది. సోమవారం స్థానిక బులియన్ మార్కెట్లో 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.2,700 పెరిగి రూ.1,22,700 (అన్ని పన్నులతో సహా) రికార్డు స్థాయిని తాకింది. గత మార్కెట్ సెషన్‌లో ఇది రూ. 1,20,000 వద్ద ముగిసింది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పతనం కావడం బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని మార్కెట్ వర్గాలు తెలిపాయి.

మహబూబాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళ అధ్యక్షురాలు శ్రీమతి చెన్నూరి విజయలక్ష్మి గారి ఆధ్వర్యంలో బిసి సంక్షేమ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల
అనుగుణంగా బిసి మహిళా
నూతన కమిటీల ఎన్నిక బిసి
సంక్షేమ సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ పొన్నబోయిన మాధవి గారు జిల్లా సెక్రెటరీ మంద రేణుక గారు టౌన్ ప్రెసిడెంట్ పిట్టల నాగమణి గారు టౌన్ ఉపాధ్యక్షులు భోజన పల్లి గోవిందమ్మ గారు టౌన్ ప్రధాన కార్యదర్శి తోకల కవిత ఆర్గనైజింగ్
సెక్రటరీ గా నక్క శిరీష టౌన్ సెక్రటరీ గా నక్క సంధ్య



మహిళ అధ్యక్షురాలు శ్రీమతి చెన్నూరి విజయలక్ష్మి గారు చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయడం జరిగింది
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ
మన్మంధరం ఉత్సాహంతో
మనము బిసి మహిళల హక్కుల
కోసం సంగటితంగా మనకు జరుగుతన్న అన్యాన్ని ఎదిరించి
పోరాడాలి అప్పుడు మనహక్కులు సాధించానుకో
గలుగుతాం అన్ని బిసి కుల సంఘలా జేఏసీ గా ఏర్పడి
ఒకటే నినాదంతో ముందుకు
వెళ్ళాలి అప్పుడే మన హక్కులు
పోరాడి సాదించుకుందాం
అంతే కాకుండా ఈ సందర్బంగా
మా బిసి మహిళా సబ్ కోట
మాదిమాకు అమలు చేసి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం
నరేంద్ర మోడీ నీ డిమాండ్
చేస్తున్నాం అది జరిగే వరుకు
మనము సంగటితం కావాలి
బీసీ నూతనంగా ఎన్నుకోబడిన
బిసి మహిళా నాయకురానండ్లకు
వారికి నాయొక్క శుభాకాంక్షలు తెలియజేస్తూ

జై బీసీ జై జై బిసి







హైదరాబాద్ :-
హైదరాబాద్ రవీంద్ర భారతిలో 25వ దరువు జాతర కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ ఒ సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు గారితో కలిసి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఆయన మాట్లాడతూ ఈ లాంటి కార్యక్రమాలు ప్రజానీకానికి ఎంతో దోహదపడుతాయి గనుక మన . తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడంలో దరువు జాతర లాంటి కార్యక్రమాలు కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను, కళాకారులను,అభినందించారు.



రిలైఫ్ న్యూరో రీహాబిలిటేషన్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ కుందూరు జయవీర్ గారు.
హైదరాబాద్ లోని దీచీ రెడ్డి దగ్గర ఏర్పాటు చేసిన రిలైఫ్ న్యూరో రీహాబిలిటేషన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సహచర ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గారితో కలిసి పాల్గొని, రిలైఫ్ న్యూరో రీహాబిలిటేషన్ సెంటర్ ను ప్రారంభించి, హాస్పిటల్ యజమానికి శుభాకాంక్షలు తెలియజేసిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే శ్రీ కుందూరు జయవీర్ గారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







ఈరోజు దీూ= బ్రదర్స్ ఆధ్వర్యంలో ప్రతిరోజు మధ్యాహ్నం 3 వేల మందికి పంపిణీ చేసే ఉచిత పెరుగన్నం పంపిణీ కార్యక్రమం 7వ రోజు ప్రారంభించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - దీూ= గారు వారి తనయులు యువ నాయకులు బత్తుల సాయి ప్రసన్న గార్లు. పెరుగన్నం పంపిణీ చేసారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణానికి విచ్చేసే ప్రజలకు,రైతులకు, ఉపసమనం కోసం రోజు దాదాపు 3 వేల మందికి పంపిణీ చేయడం జరుగుతుంది అని అన్నారు.. ఈ కార్యక్రమం జూన్ 2వ తేదీ వరకు కొనసాగుతుంది అని అన్నారు.. ఏరియా ఆసుపత్రి మరియు మున్సిపల్ కాంప్లెక్స్ నందు పంపిణీ జరుగుతుంది అన్నారు.. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బంటు శ్రీనివాస్ గారు, కాంగ్రెస్ నాయకులు దేశిడి శేఖర్ రెడ్డి గారు, తలకొప్పుల సైదులు గారు, గడ్డం పురుషోత్తం రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు దీూ= బ్రదర్స్ పాల్గొన్నారు.







బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి నదీతీరం వెంట ఉన్న అన్ని ఆలయాలను అభివృద్ధి చేయాలన్న సంకల్పంలో భాగంగా ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం పునరుద్ధరణకు భూమి పూజ నిర్వహించారు. గోదావరి పుష్కరాల నాటికి శాశ్వత ప్రాతిపదికన దేవాలయాలను అభివృద్ధి చేయాలన్న లక్ష్యం మేరకు 198 కోట్ల రూపాయలతో చేపట్టిన పునరుద్ధరణ పనులకు ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేశారు. ఇదే సందర్భంలో కాళేశ్వరం బస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, పొన్నం ప్రభాకర్ గారు, వివేక్ వెంకటస్వామి గారు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు, ఇతర ప్రజాప్రతినిధులు, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఛైర్మన్ అనిల్ జైన్ గారితో పాటు అధికారులు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ముఖ్యమంత్రి గారు ముందుగా శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదాశీర్వచనం అందించారు.

జయశంకర్ జిల్లా, మహదేవ్ పూర్ మండలం, అంబటపల్లి వద్ద మేడిగడ్డ (లక్ష్మీ) బ్యారేజీ పరిశీలన, దెబ్బతిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పునరుద్ధరణ ప్రణాళికలపై సమీక్ష అనంతరం ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు మీడియా సమావేశంలో పాల్గొన్నారు. నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, మరికొందరు మంత్రులు, ప్రజాప్రతినిధులు, పునరుద్ధరణ కమిటీ ప్రతినిధులు, అధికారులు, ఇంజనీర్లతో కలిసి ముఖ్యమంత్రి గారు బ్యారేజీని పరిశీలించి, సమీక్ష నిర్వహించారు. సంబంధిత అంశాలను ప్రెస్ మీట్ లో వెల్లడిస్తారు.కాళేశ్వరం ప్రాజెక్టులోని దెబ్బతిన్న మూడు బ్యారేజీలకు మరమ్మతులు చేపట్టి, వాటిని వినియోగంలోకి తీసుకురావాలని ప్రజా ప్రభుత్వం సంకల్పించింది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (చీణూూ) సూచనల మేరకు పనులను వేగవంతం చేయాలని, ఇందుకోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి నిరంతర పర్యవేక్షణ చేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (జఔూూ) ఆధ్వర్యంలో జరుగుతున్న పరీక్షలు పూర్తి చేయాలని, ప్రతి పనిలో సెంట్రల్ వాటర్ కమిషన్ (జఔజ) సభ్యులు భాగస్వాములయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు.మేడిగడ్డ వద్ద కుంగిన పిల్లర్లతో పాటు మొత్తం 1.6 కిలోమీటర్ల బ్యారేజీని సమగ్రంగా అధ్యయనం చేయనుండగా, పనుల్లో జాప్యం లేకుండా



డిసెంబరు వరకు పూర్తి షెడ్యూల్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి గారు అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు పునరుద్ధరణ పనులకు నిధుల ఇబ్బంది రానివ్వబోమని స్పష్టం చేశారు. మేడిగడ్డ వద్ద బేస్ క్యాంపు ఏర్పాటు చేయాలని సూచించిన ముఖ్యమంత్రి గారు, పనులు ప్రారంభమయ్యాక తానే స్వయంగా వస్తానని గత సమీక్షాసమావేశంలో వెల్లడించిన మేరకు నేడు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటిస్తున్నారు.









మన నల్లగొండ మన ప్రియతమ నాయకుడు
శాసనమండలి చైర్మన్
గుత్తా సుఖేందర్ రెడ్డి గారు
ప్రజాసేవకు అంకితం
మీ సేవలో ఎల్లప్పుడూ
నల్లగొండ అభివృద్ధి కోసమే మా మద్దతు...

# మంత్రి వివేక్ వెంకటస్వామి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లతో కలిసి కాటారం లో సీఎం సభ ఏర్పాట్లను పర్యవేక్షించిన పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ




కాటారం । తేదీ: 20-04-2026

గడ్డం వంశీకృష్ణ గారు కాటారం పట్టణంలో నిర్వహించనున్న సీఎం సభకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి గారి సభ విజయవంతం కావడానికి అవసరమైన వేదిక, ప్రజల కూర్చొనే ఏర్పాట్లు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను అధికారులతో కలిసి సమీక్షించారు. అలాగే వివేక్ వెంకటస్వామి మరియు దుద్దిళ్ల శ్రీధర్ బాబు లతో కలిసి సభా ప్రాంగణాన్ని సందర్శించారు.



ఈ రోజు తెలంగాణ రాష్ట్ర అటవీ మరియు పర్యావరణదేవాదయ ధర్మాదయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖగారి కుటుంబ సభ్యులతో కలిసి ×ాఖజూచీ దేవాలయాన్ని సందర్శించి భక్తి భావంతో దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఓవర్సీస్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ సమావేశం ఐక్యత, సేవాభావం మరియు సమాజ అభివృద్ధికి సంకేతంగా నిలిచింది. ఈకార్యక్రమంలో మర్యాద పూర్వకంగా మంత్రి గారి కుటుంబ సభ్యులను కలిసిన మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రాజోలు బాలుతండాగ్రామ వాస్తవ్యులు ఉన్నత విద్య వంతులు యంగ్ డైనమిక్ లీడర్ సోను రాజ్ పుత్




# సొంతింటి కల నెరవేర్చిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం



అన్వేషనేత్రం ప్రతినిధి

దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం బండర్ పల్లి గ్రామంలో మా చెల్లి కుటుంబ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇల్లును దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి గారు గృహప్రవేశంను ప్రారంభించారు. పేదవాడి సొంత ఇంటి కల నిర్మాణం నెరవేర్చటంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో సాధ్యమవుతుంది. ప్రతి లబ్ధిదారులు కుటుంబంతో సంతోష వ్యక్త చేయడం ప్రభుత్వానికి రుణపడి ఉంటామని సంతోష వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా బండరుపల్లి గ్రామ సర్పంచ్, గ్రామ నాయకులు మరియు చిన్నచింతకుంటల మండల నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలుకాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా దేవరకద్ర నియోజకవర్గం


# పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గారి పర్యటన

తేదీ: 21-04-2026



1. ఉదయం 6:30 గంటలకు ప్రగతి స్టేడియం, శ్రీరాంపూర్ వద్ద మార్నింగ్ వాక్.
2. ఉదయం 8:00 నుండి 11:00 గంటల వరకు మంచిర్యాలలోని ఎంపీ కార్యాలయంలో "ప్రజా వేదిక" -- ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎంపీ గారిని కలిసి తెలియజేసుకోవచ్చు.
3. 11.30 మంచిర్యాల రైల్వే స్టేషన్ సందర్శన --అమృత్ భారత్ లో భాగంగా జరుగుతున్న రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు పరిశీలన
4. 12.00 మంచిర్యాల ఐబీ లో నిర్మిస్తున్న ఆసుపత్రి పనుల పరిశీలన.
5. 12.30 పట్టణ లైబ్రరీలో నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్ల పనుల పరిశీలన.
6. 1.00 మోడల్ స్కూల్ హాస్టల్ మరమ్మతుల పనుల పరిశీలన




# హబ్సిగూడ స్ట్రీట్ నంబర్ 8లో చలివేంద్రం ప్రారంభం

అన్వేషనేత్రం ప్రతినిధి


ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి గారు, కంది శ్రవణ్ రెడ్డి గారు హబ్సిగూడ డివిజన్ ఇంద్ర ఆర్కేడ్ అపార్ట్మెంట్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు ఇంద్ర ఆర్కేడ్ అపార్ట్మెంట్ అసోసియేషన్ ఆద్వర్యంలో హబ్సిగూడ డివిజన్ స్ట్రీట్ నెంబర్ 8 ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి గారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి గారు పాల్గొన్నారు. అనంతరం పరమేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు



ముందుకు వచ్చిన ఇంద్ర ఆర్కేడ్ అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులను అభినందిస్తున్నట్లు చెప్పారు. హబ్సిగూడ ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి,ఎక్స్ ఫ్లోర్ లీడర్ కంది ఆగి రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ గణేష్ నాయక్, మురళి ముదిరాజ్, రాజు నాయక్, గుండు రాజు, కిషన్ నాయక్, ఇంద్ర ఆర్కేడ్ అపార్ట్మెంట్ అసోసియేషన్ అధ్యక్షురాలు వాసవి, సెక్రటరీ మమత, ట్రెజరర్ శిల్పా, కమిటీ మెంబర్స్ పద్మజ, ఫ్రాంక్లిన్, సందీప్, సుమతి, ఎం.జగన్ మోహన్ రెడ్డి, జయిశ్రీ, వాణి, హరిహర వర్మ, ఆంజనేయులు, సీమ, మల్లారెడ్డి, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.








# మేడిగడ్డ బ్యారేజీ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు

అన్వేషనేత్రం ప్రతినిధి

కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును పునరుద్ధరించాలని సంకల్పించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు కుంగిపోయిన మేడిగడ్డ బ్యారేజీ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. మంత్రులు, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో కలిసి మేడిగడ్డ డ్యామ్ సైట్‌ను చేరుకున్న ముఖ్యమంత్రి గారు పునరుద్ధరణ చేపట్టడానికి సంబంధించి జరుగుతున్న జియోఫిజికల్, జియోటెక్నికల్ పరీక్షలను పరిశీలించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చీఱూూ తో పాటు ఇతర సంస్థల సూచనల ప్రకారం మేడిగడ్డను పునరుద్ధరించడానికి చేపట్టాల్సిన పనులపై జరుగుతున్న పరీక్షలను ఒక్కొక్కటిగా పరిశీలించారు. మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, పొన్నం ప్రభాకర్ గారు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు, వివేక్ వెంకటస్వామి గారు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ అనిల్ జైన్ గారితో పాటు నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి గారు వెంట ఉన్నారు. బ్యారేజీ కుంగిన ప్రాంతంలో పరిస్థితులను నీటి పారుదల శాఖ అధికారులు సమగ్రంగా వివరించారు. పునరుద్ధరణకు నిర్వహిస్తున్న వివిధ పరీక్షల విధానాలను తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు పలు అంశాలపై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మేడిగడ్డ బ్యారేజీ వద్ద పియర్స్ 20, 21, 22 వద్ద బోర్ రిగ్స్ ద్వారా జియోటెక్నికల్, జియోఫిజికల్, జీపీఆర్, శాంపిల్స్ సేకరణ పనులను పరిశీలించారు. పునరుద్ధరణ పనులు చేపడుతున్న నేపథ్యంలో 520 బోర్ రిగ్స్ ద్వారా శాంపిల్స్ సేకరించి సెంట్రల్ వాటర్ అండ్ రీసెర్చ్ స్టేషన్ (చజబూ=ూ) కు పంపనున్నారు. అక్కడ ల్యాబ్‌లో పరీక్షల





అనంతరం దెబ్బతిన్న బ్యారేజీకి సంబంధించి పూర్తి అవగాహన రానుంది. డ్రోన్ బేస్డ్ ఫూ= టెస్ట్‌కు సంబంధించి అధికారులు ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రతినిధి బృందానికి అధికారులు వివరించారు. ఈ పరీక్షల ద్వారా 20 నుంచి 30 మీటర్ల లోతు వరకు పియర్స్ వద్ద నేల స్వభావానికి సంబంధించి ఫలితాలను తెలుసుకోవచ్చని అధికారులు తెలిపారు. బ్యారేజీ వద్ద సీలెంట్ పైల్స్‌కు సంబంధించి సమాంతర క్రాస్‌హోల్ సీస్మిక్ టెస్ట్ వివరాలను తెలిపారు. ప్రాజెక్టు పునరుద్ధరణకు సంబంధించి బ్యారేజీ వద్ద సాగుతున్న వివిధ పరీక్షలను పరిశీలించిన అనంతరం మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించి పలు సూచనలు చేశారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ లోపాలను సరిచేసి పునరుద్ధరించడంలో ఎలా ముందుకెళ్లాలో ఒక స్పష్టత వచ్చిందని, పునరుద్ధరణలో భాగస్వామ్యమయ్యే సంస్థలు, అధికారులు, నిపుణులు సమస్యను అర్థం చేసుకుంటే సగం పరిష్కారం లభించినట్టేనని చెప్పారు. ప్రస్తుతం కొనసాగుతున్న పరీక్షల ద్వారా సమస్యను పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాత అధికారులు పనులు మొదలు పెట్టాలని చెప్పారు. సేకరించిన



శాంపిల్స్ ద్వారా వచ్చే ఫలితాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని సూచించారు. చీఱూూ మార్గదర్శకాలకు అనుగుణంగానే ముందుకు వెళ్లాలని, ప్రతి విషయంలో వారి అనుమతి తీసుకుని ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ అధికారులతో పాటు వివిధ కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీల ప్రతినిధులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో లిరంగమ్మగూడెంలో ఐకెపి సెంటర్ ప్రారంభం





మార్కెట్ వైస్ చైర్మన్ సింగిరెడ్డి మల్లారెడ్డి ఆధ్వర్యంలో

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామపంచాయతీ రంగమ్మగూడ విలేజ్ లో ఈ రోజు ఐకెపి మార్కెట్ సెంటర్ ను లిమార్కెట్ డైరెక్టర్ దుండిగళ్ళ సత్తయ్య కక్కిరేణి గ్రామ సర్పంచ్ చిల్ల మధురవేణి సురేష్, ఉపసర్పంచ్ పాండు రంగమ్మ గూడెం 10.వ వార్డ్ మెంబర్ వంగల అవినాష్ ఈ రోజు రంగమ్మ గూడెం లో ఐకెపి సెంటర్ ను ప్రారంభించడం జరిగింది యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామపంచాయతీ రంగమ్మ గూడెంలో ధాన్యం కొనుగోలు సెంటర్ ను ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐకెపి మార్కెట్ సభ్యులు గునుగంటి సురేందర్రావు, మాంద్ర పూజ, వేముల రోజా, నడిగోటి శృతి, సింగిల్ విండో డైరెక్టర్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వేముల దయాకర్, పిండి సైదులు, తెడ్ల సత్యనారాయణ చిల్ల మధు మాధవరం కిషన్ రావు, సుదగాని సత్తయ్య, పనకంటి లింగారావు,పనకంటి కిషన్ రావు,నాగులవంచ శ్రీకాంత్, మంద్ర సత్తయ్య, మద్దె గళ్ళ శీను మంద్రా ఉపేందర్ రంగమ్మగూడెం రైతులు పాల్గొన్నారు...

## ఏటిసి,ఐటిఐ కళాశాలల నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు..

మునుగోడు నియోజకవర్గం:-అన్వేషనేత్రం ప్రతినిధి

మునుగోడు నియోజకవర్గానికి మంజూరైన ఏటిసి (అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్)మరియు ఐటిఐ కళాశాలలో నూతన భవనాల నిర్మాణానికి కావలసిన ప్రభుత్వ స్థలాన్ని చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేటలో చండూరు రెవిన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు గౌరవ మునుగోలు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు... ఏటిసి మరియు ఐటిఐ కళాశాలల నిర్మాణాలను ఒకే క్యాంపస్ లో ఉండే విధంగా ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని ఆర్డీవో మరియు ఎమ్మార్వోలకు





సూచించారు..వెంటనే నల్గొండ కలెక్టర్ కి ఫోన్ చేసి 5 ఎకరాల ప్రభుత్వ స్థల కేటాయింపు విషయంలో వేగంగా పనులు జరగాలని సూచించారు..అనంతరం ఇటీవల చండూరు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణం కొరకు బంగారుగడ్డ శివారులో శంకుస్థాపన చేసిన ప్రదేశాన్ని సందర్శించి... భవిష్యత్తు 50 సంవత్సరాలకు ఉపయోగపడే విధంగా మెయిన్ రోడ్డుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాల నిర్మాణం ఉండాలని పక్కనే ఉన్న దేవాదాయ శాఖకు సంబంధించిన స్థలాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేటాయించాలని దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుకు ఫోన్ చేసి తెలిపారు..వెంటనే స్పందించిన కమిషనర్ నివేదిక తెప్పించుకొని వెంటనే దేవాదాయ శాఖకు చెందిన భూమిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేటాయిస్తామని హామీ ఇచ్చారు... ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డీవో శ్రీదేవి ఎమ్మార్వో రమాకాంత్ శర్మ, సర్వేయర్ నాగరాజు,చండూరు మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాస్ తో పాటు చండూరు మున్సిపాలిటీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

## చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి లోక్ సభ సభ్యులు... హరీష్ రావు ఢిల్లీ టూర్ పై ఎంపీ చామల కిరణ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు...

బిఆర్ఎస్ పార్టీలో ముసలం మొదలయింది


జీవన్ రెడ్డి పార్టీలో చేరడం బిఆర్ఎస్ నేతలకు ఇష్టం లేదు

జీవన్ రెడ్డిని ఎప్పుడూ హరీష్ రావు పార్టీలోకి ఆహ్వానించలేదు

కేటీఆర్ జీవన్ రెడ్డి ఇంటికి వెళ్ళినప్పుడు హరీష్ రావు వెళ్ళలేదు

రెండవ సారి జగిత్యాలకు వెళ్లినప్పుడు కేటీఆర్ హరీష్ రావు ఇంటికి వెళ్లి బ్రతిమిలాడి తీసుకువెళ్లారుకేసీఆర్ ఇంటికి జీవన్ రెడ్డి వచ్చినప్పుడు హరీష్ రావు వెళ్ళలేదుకవిత బిఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి కొత్త పార్టీ పెట్టుకుంటుందికేసీఆర్ సంవత్సరం తర్వాత బయటకు వస్తుంటే హరీష్ రావు ఢిల్లీ వెళ్లారుబిఆర్ఎస్ భవిష్యత్ అంధకారంలో ఉందిహరీష్ రావు ఢిల్లీలో ఎవరిని కలిసి మాట్లాడారు అనేది త్వరలో బయటకు వస్తుందిహరీష్ రావు భవిష్యత్ ప్రణాళికలు ఏంటి అనేది ప్రజలకు తెలుసు

కేసీఆర్ సంవత్సరంలో ఒక రోజు పండుగకు బయటకు వస్తున్నారుజీవన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరడం వలన లాభం కంటే నష్టం ఎక్కువజీవన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరడం వాళ్ళ కార్యకర్తలకే ఇష్టం లేదుజీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ కు వ్యతిరేకంగా మాట్లాడారుజీవన్ రెడ్డికి కాంగ్రెస్ సముచిత స్థానం ఇచ్చిందిబిఆర్ఎస్ పార్టీలో జీవన్ రెడ్డి ఒక్క రోజు మాత్రమే విఐపిబిఆర్ఎస్ పార్టీలో చేరిన సీనియర్ నేతల పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందో తెలంగాణ ప్రజలకు తెలుసుజీవన్ రెడ్డిని చేర్చుకుని కాంగ్రెస్ బలహీన పడింది అని చెప్పే ప్రయత్నం బిఆర్ఎస్ చేస్తోందిబిఆర్ఎస్ పార్టీలో ముసలం మొదలు అయిందిబిఆర్ఎస్ మునిగిపోయే పడవ





## సాదర స్వాగతం



హైదరాబాద్ :-

హైదరాబాద్‌లోని ప్రెస్ అకాడమీ కార్యాలయాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి గారు ఎమ్మెల్యే గారికి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మీడియా ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభమని, సమాజంలో జరుగుతున్న విషయాలను ప్రజలకు చేరవేయడంలో పాత్రికేయుల సేవలు ఎంతో ముఖ్యమని కొనియాడారు. ప్రెస్ అకాడమీ ద్వారా జర్నలిస్టులకు శిక్షణా కార్యక్రమాలు, సౌకర్యాలను మరింత విస్తరించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. అలాగే గ్రామీణ ప్రాంతాల జర్నలిస్టులకు మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.






దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారి సహకారంతో దేవరకొండలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు..... తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరైనట్లు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ గారు తెలిపారు...వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇవి ప్రారంభం కానున్నాయి. కార్పొరేట్ స్థాయిలో తరగతి గదులు, క్రీడ మైదానాలు, ప్రయోగశాలలు అభివృద్ధి చేయనున్నారు..

అన్వేష నేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

ఆట



# రాజస్థాన్‌పై వ్యూహం బాగా పని చేసింది

## సన్‌రైజర్స్ హైదరాబాద్ సారథి ఇషాన్ కిషన్



సన్‌రైజర్స్ హైదరాబాద్ తాత్కాలిక సారథి ఇషాన్ కిషన్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. జట్టు ప్రయోజనాల దృష్ట్యా వికెట్ కీపింగ్ బాధ్యతల నుంచి తప్పుకుని, కేవలం ఫీల్డర్‌గా మైదానంలో ఉండాలని నిశ్చయించుకున్నాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ మార్పు స్పష్టమైన ఫలితాలను ఇవ్వడమే కాకుండా, బౌలర్లతో కమ్యూనికేషన్ సమస్యను కూడా తీర్చిందని ఆయన వెల్లడించాడు. సాధారణంగా ఎంఎస్ ధోనీ వంటి దిగ్గజాలు వికెట్ల వెనుక ఉండి జట్టును అద్భుతంగా నడిపించేవాడు. అయితే తాను ధోనీని కాదని, వికెట్ కీపింగ్ చేస్తూ బౌలర్లను నియంత్రించడం తనకు సవాలుగా మారుతోందని ఇషాన్ కిషన్ నిజాయితీగా ఒప్పుకున్నాడు. కీపింగ్ గ్లౌజులు ధరించినప్పుడు బౌలర్ల వద్దకు వెళ్లి ప్రణాళికలు చర్చించడానికి సమయం సరిపోవడం లేదని, దీనివల్ల క్షేత్రస్థాయిలో కొంత గందరగోళం నెలకొంటుందని ఆయన అభిప్రాయపడ్డాడు. అందుకే సలీల్ అరోరాకు కీపింగ్ బాధ్యతలు అప్పగించి, తాను ఫీల్డింగ్‌లో ఉంటూ బౌలర్లతో నిరంతరం సంప్రదింపులు జరిపినట్లు తెలిపాడు. పాట్ కమిన్స్ గైర్హాజరీలో జట్టును నడిపిస్తున్న ఇషాన్, ఫీల్డర్‌గా ఉండటం వల్ల బౌలర్లకు ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వడం సులభమైందని తెలిపాడు. "కెప్టెన్‌గా బౌలర్లతో మాట్లాడటం చాలా ముఖ్యం. ఫీల్డింగ్‌లో ఉంటే వారు ఏ బంతి వేయాలనుకుంటున్నారో చర్చించి, దానికి అనుగుణంగా ఫీల్డింగ్ సెట్ చేయవచ్చు. రాజస్థాన్‌పై ఈ వ్యూహం బాగా పనిచేసింది" అని మ్యాచ్ అనంతరం ఇషాన్ పేర్కొన్నాడు. రాబోయే మ్యాచ్‌ల్లో కూడా ఇదే పద్ధతిని కొనసాగించే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశాడు. రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓపెనర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ త్వరగా అవుట్ అయినప్పటికీ, ఇషాన్ కిషన్ 91 పరుగులతో బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడాడు. జట్టు బ్యాటింగ్ సామర్థ్యంపై ఆయన ధీమా వ్యక్తం చేశాడు. "మా జట్టులో ప్రతి మ్యాచ్‌లోనూ 200 పైగా పరుగులు చేసే సత్తా ఉంది. ముఖ్యంగా అభిషేక్ శర్మ ఒకసారి కుదురుకుంటే జట్టు స్కోరును 260 నుంచి 270 వరకు తీసుకెళ్లగలడు. అందుకే అతడిని తన సహజ సిద్ధమైన ఆటను ఆడనిస్తున్నాం. తర్వాతి మ్యాచ్‌లో అతను మరింత కసితో ఆడతాడని నమ్ముతున్నాను" అని ఇషాన్ వివరించాడు. కెప్టెన్సీ భారంతో బ్యాటింగ్ లేదా ఫీల్డింగ్‌లో ఇబ్బంది పడకుండా, జట్టు గెలుపు కోసం తన వ్యక్తిగత బాధ్యతలను మార్చుకోవడానికి సిద్ధపడటం ఇషాన్ కిషన్ పరిణతికి నిదర్శనం. ఈ కొత్త వ్యూహం సన్‌రైజర్స్‌కు ఈ సీజన్‌లో మరిన్ని విజయాలను అందిస్తుందో లేదో వేచి చూడాలి.



# రియాన్ పరాగ్‌పై కృష్ణమాచారి శ్రీకాంత్ ఆగ్రహం

రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్‌పై టీమిండియా మాజీ కెప్టెన్ కృష్ణమాచారి శ్రీకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. రియాన్ పరాగ్ ఫోజు కొట్టడం తప్ప రాణించింది ఏం లేదని మండిపడ్డాడు. కెప్టెన్‌గా.. బ్యాటర్‌గా అతను దారుణంగా విఫలమయ్యాడని అభిప్రాయపడ్డాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 57 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. వరుసగా నాలుగు విజయాల తర్వాత తొలి ఓటమిని చవిచూసింది. ఈ మ్యాచ్‌పై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన క్రిష్ శ్రీకాంత్.. రియాన్ పరాగ్ చెత్త కెప్టెన్సీతోనే రాజస్థాన్ రాయల్స్ ఓటమిపాలైందని అభిప్రాయపడ్డాడు. 'రియాన్ పరాగ్ జట్టులో ఫోజు కొట్టడానికే ఉన్నాడు. స్టైల్‌గా బ్యాటింగ్‌కు వచ్చి త్వరగా ఔటయ్యాడు. ప్రెజెంటేషన్ వేడుకలో మాట్లాడి వెళ్లిపోయాడు. అంతా ఫోజు కొట్టడం తప్పా మరేమీ చేయలేదు. జడేజా వంటి సీనియర్ బౌలర్‌కు బౌలింగ్ ఇవ్వలేదు. ఎందుకని అడిగితే.. రవి బిష్ణోయ్‌నే సన్‌రైజర్స్ బ్యాటర్లు చితక్కొట్టారని, లెఫ్టార్మ్ బ్యాటర్ అయిన ఇషాన్ కిషన్ మెరుగ్గా ఆడుతుండటంతో బౌలింగ్ ఇవ్వలేదని చెప్పాడు. లెఫ్టార్మ్ స్పిన్నర్.. లెఫ్టార్మ్ బ్యాటర్‌కు బౌలింగ్ చేయకూడదనే రూల్ ఏమైనా ఉందా? ఇది అసంబద్ధం.సన్‌రైజర్స్ హైదరాబాద్ అద్భుత ప్రదర్శన కనబర్చింది. ముఖ్యంగా ప్రఫుల్ హింగే తొలి ఓవర్‌లోనే మ్యాచ్‌ను ముగించాడు. ఇషాన్ కిషన్ కెప్టెన్సీ కూడా చాలా బాగుంది. వారికి నలుగురు యువ బౌలర్లున్నారు. వారితోనే రాజస్థాన్ రాయల్స్‌ను ఆలౌట్ చేశారు. అద్భుతం.'అని క్రిష్ శ్రీకాంత్ కొనియాడాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 216 పరుగుల భారీ స్కోర్ చేసింది. కెప్టెన్ ఇషాన్ కిషన్(44 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లతో 91) తృటిలో శతకం చేజార్చుకోగా.. హెన్రీచ్ క్లాసెన్(26 బంతుల్లో ఫోర్, 3 సిక్స్‌లతో 40), నితీష్ కుమార్ రెడ్డి(13 బంతుల్లో 4 సిక్స్‌లతో 28), సలీల్ అరోరా(13 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 24 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్(2/37) రెండు వికెట్లు తీయగా.. సందీప్ శర్మ, తుషార్ దేశ్‌పాండే, రియాన్ పరాగ్ తలో వికెట్ తీసారు. అనంతరం రాజస్థాన్ రాయల్స్ 19 ఓవర్లలో 159 పరుగులకు కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది.

అన్వేష నేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక



సినిమా
CINEMA




# శౌర్యువ్ దర్శకత్వంలో ....విజయ్ కొత్త ప్రాజెక్ట్

ఇప్పటికే రెండు క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విజయ్ దేవరకొండ.. శౌర్యువ్ దర్శకత్వంలో నటించే అవకాశాలున్నాయంటూ ఇటీవల ప్రచారం జరిగింది. దానిపై శనివారం అధికారిక ప్రకటన వెలువడింది. శౌర్యువ్‌తో సినిమాని ప్రకటిస్తూ.. విజయ్ షేర్ చేసిన పోస్టర్ ఆసక్తి రేకెత్తించేలా ఉంది. ఈ పోస్టర్‌తో మూవీ టీమ్‌ని పరిచయం చేశారు. జంతువులు, ఆయుధాలను హైలైట్ చేయడంతో ఇది వైలెంట్ మూవీ అని అర్థమవుతోంది. 'ఈ కోపమంతా ఒకప్పుడు ప్రేమే' అనే క్యాప్షన్ బట్టి.. ప్రేమలో విఫలమైన ఓ యువకుడి కథగా ఈ చిత్రం తెరకెక్కుతున్నట్టు తెలుస్తోంది. 'హాయ్ నాన్న'తో తొలి ప్రయత్నంలోనే మెప్పించిన దర్శకుడు శౌర్యువ్. తండ్రీకూతుళ్ల అనుబంధం నేపథ్యంతో విజయం అందుకున్న ఆయన.. ఇప్పుడు యాక్షన్‌కు ప్రాధాన్యం ఇచ్చినట్లు పోస్టర్‌ని చూస్తే తెలుస్తోంది. వర్కింగ్ టైటిల్‌తో త్వరలో ప్రారంభం కానున్న ఈ సినిమాకి హేషబ్ అబ్దుల్ సంగీత దర్శకుడు. హాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ అలెజండ్రో మార్టినెజ్ ఈ చిత్రానికి వర్క్ చేయనుండటం విశేషం. హీరోయిన్ వివరాలు ఇంకా ప్రకటించలేదు. రాహుల్ సాంకృత్యాన్ డైరెక్షన్‌లో 'రణబాలి'లో నటిస్తున్నారు విజయ్. ఇదొక పీరియాడికల్ యాక్షన్ మూవీ. రష్మిక హీరోయిన్. ఈ చిత్రం సెప్టెంబరు 11న విడుదల కానుంది. మరోవైపు, రవికిరణ్ కోలా దర్శకత్వంలో 'రౌడీ జనార్దన'లో విజయ్ నటిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ యాక్షన్ డ్రామాలో కీర్తి సురేశ్ హీరోయిన్.

# అన్ని షేడ్స్‌లో నటించాల్సిందే: రాశి



ఒకప్పుడు హీరోయిన్‌గా మెరిసిన రాశి ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా సందడి చేస్తున్నారు. ఆమె కీలక పాత్ర పోషించిన కొత్త సినిమా 'పాపం ప్రతాప్' మూవీ సక్సెస్ మీట్‌లో అడిగిన ప్రశ్నలకు రాశి సమాధానాలిచ్చారు. 'నిజం సినిమాలో మీరు నెగెటివ్ క్యారెక్టర్‌లో నటించారు. తర్వాత హీరోయిన్‌గా అవకాశాలు రాలేదు' అని ప్రస్తావించగా.. అది నెగెటివ్ అవుతుందని అనుకోలేదన్నారు. 'ఏ సినిమాలో ఎలాంటి పాత్ర కావాలన్నది నేను నిర్ణయించను. 'మిమ్మల్ని అనుకొనే ఈ సినిమాలోని పాత్ర రాశాను' అని పాపం ప్రతాప్ దర్శకుడు చెప్పారు. ఇలా ఎవరు చెప్పినా.. ఆయా పాత్రలు నచ్చితేనే నటిస్తా. అది పాజిటివ్ క్యారెక్టరా? నెగెటివ్ రోలా? అనేది పట్టించుకోను. ఏదైనా ఒకటే. ఓ నటిగా అన్నిరకాల షేడ్స్ ఉన్న రోల్స్ ప్లే చేయాలి. ఆ ఉద్దేశంతోనే 'నిజం'లో నటించా. కానీ, ఆ పాత్ర అంతగా నెగెటివ్ అవుతుందని అనుకోలేదు. ఇకపై ఏ రోల్ అయినా ప్రేక్షకులు అంగీకరించేవిధంగా ఉంటేనే చేస్తాను అని తెలిపారు. మహేశ్‌బాబు హీరోగా దర్శకుడు తేజ తెరకెక్కించిన చిత్రం 'నిజం'. ఇందులో గోపీచంద్ విలన్‌గా నటించారు. రాశి కూడా నెగెటివ్ ఛాయలున్న పాత్రలో కనిపించి, ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. కథానాయికగా రాణిస్తున్న సమయంలో ఇలాంటి రోల్ చేయడం ఆమె కెరీర్‌పై ప్రభావం చూపింది. 2003లో ఈ మూవీ రిలీజ్ అయింది. 'పాపం ప్రతాప్' విషయానికొస్తే.. తిరువీర్ హీరోగా ఎస్పీ దుర్గా నరేశ్ రూపొందించారు.



# వారణాసి కోసం పాట చిత్రీకరణ

కథానాయకుడు మహేశ్‌బాబు.. దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి కలయికలో రూపొందుతున్న బహుభాషా చిత్రం 'వారణాసి'. ఈ సినిమా గత కొన్నిరోజులుగా హైదరాబాద్‌లో చిత్రీకరణ చేసుకుంటున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇక్కడే ప్రత్యేకంగా సిద్ధం చేసిన ఓ భారీ సెట్‌లో పాట చిత్రీకరణ చేస్తున్నట్లు సమాచారం. దీనికి ప్రముఖ కొరియోగ్రాఫర్ బాస్కో మార్టిస్ నృత్యరీతులు అందిస్తున్నట్లు తెలిసింది. ఈ పాట చిత్రీకరణ పూర్తయ్యాక చిత్ర బృందం మే నెలంతా విరామం తీసుకోనుందని.. జూన్‌లో షూట్ తిరిగి ప్రారంభించనున్నారని తెలుస్తోంది. వివిధ యుగాలతో ముడిపడి సాగే ఆసక్తికర కథతో ఈ సినిమా ముస్తాబవుతుండగా.. మహేశ్ దీంట్లో శ్రీరాముడిగా, రుద్రగా రెండు పాత్రల్లో అలరించనున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434